క్లుప్తంగా

కలుషిత నీటి సరఫరా



పండూరు నీటి పథకం నుంచి రంగు మారి వస్తున్న తాగు నీరు

కాకినాడ రూరల్: రంగు మారిన కుళాయి నీటిని సరఫరా చేయడంతో తాగలేక ఇబ్బందులు పడుతున్నామని తిమ్మాపురంలోని మారుతినగర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండూరు సీపీడబ్ల్యూఎస్ నుంచి తాగు నీటిని ఫిల్టర్ చేయకుండా చాలా రోజులుగా పంపింగ్ చేయడంతో కుళాయిలు ద్వారా నీరు రంగు మారి వస్తోందని, వీటిని తాగు నీటి అవసరాలకు వినియోగిస్తున్నామన్నారు. దీనిపై గ్రామ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణను వివరణ కోరగా వేసవి నుంచి పండూరు వాటర్ స్కీమ్ నుంచి తిమ్మాపురంలో ఎరుపు రంగులో నీరు వస్తోందని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న రామకృష్ణారావు

బోట్‌క్లబ్: ప్రతిభావంతులైన విద్యార్థులకు విడోస్ హోమ్ వ్యవస్థాపక చైర్మన్ పైండా రామకృష్ణారావు శుక్రవారం ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక సాలిపేట మున్సిపల్ గరల్స్ హైస్కూల్ విద్యార్థులకు ఈ మేరకు స్కాలర్‌షిప్‌లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్రం సీనియర్ అసిస్టెంట్ బచ్చు నాగబాబు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



ప్రదర్శనలో కళాకారుల నృత్య భంగిమ

బోట్‌క్లబ్: న్యూఢిల్లీకి చెందిన సీతానాగజ్యోతి, అభినయ నాగజ్యోతి, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో సాగిన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఫౌండేషన్ ఫర్ డెవలప్ ఇండియా వారి ఆధ్వర్యంలో కూచిపూడి మార్గం పేరుతో స్థానిక సూర్యకళా మందిరంలో శుక్రవారం రాత్రి ఈ నృత్య ప్రదర్శన నిర్వహించారు. మా తెలుగు తల్లికి మల్లెపూ దండతో ప్రారంభమైన వీరి నృత్య ప్రదర్శన వందేమాతరంతో ముగిసింది. పూర్వ రంగం , గణేశ స్తుతి, జతి స్వరం, దశావతార శబ్దం, బృందావన నిలయమే కీర్తన, తులసీదాసు రచించిన శ్రీరామచంద్ర వంటి కీర్తనలకు కళాకారులు చేసిన నృత్యం ఆద్యంతం జనరంజకంగా సాగింది. తొలుత నాట్యాచార్య కృష్ణకుమార్, ప్రముఖ గాయని పెద్దాడ సూర్యకుమారి, లక్కరాజు సత్యనారాయణ్, తుర్లపాటి మాణిక్యాంబ, ఆనెం ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతానాగజ్యోతి మాట్లాడుతూ, తనతో పాటు, తన శిష్యులు దేశవిదేశాల్లో వందలాది ప్రదర్శనలు ఇచ్చినట్టు చెప్పారు.

చిన్నారి నక్షత్రకు అవార్డు



నక్షత్రకు అవార్డు అందజేస్తున్న అనంత శేషదాస్

కాకినాడ క్రైం: శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని అచ్చంపేట ఇస్కాన్ దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన సంప్రదాయ వస్త్రధారణ పోటీలో స్థానిక ఆశ్రం పాఠశాల విద్యార్థిని నక్షత్ర ఉత్తమ ఫ్యాన్సీ డ్రెస్ అవార్డు దక్కించుకుంది. 100 మందికి పైగా చిన్నారులు ఈ పోటీలో పాల్గొన్నారు. కాకినాడ ఇస్కాన్ పర్యవేక్షకుడు అనంత శేష దాస్ ఈ అవార్డు నక్షత్రకు అందజేశారు.

హరికృష్ణకు బెస్ట్ స్టూడెంట్ అవార్డు



హరికృష్ణ ప్రసాద్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న ఆర్‌ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్

కాకినాడ క్రైం: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్న తోట హరికృష్ణ ప్రసాద్‌ను 2025 ఏడాదికి బెస్ట్ స్టూడెంట్ అవార్డు వరించింది. ఆర్‌ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.విష్ణువర్ధన్ ఈ అవార్డును శుక్రవారం కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో అందజేశారు. విద్యలో రాణింపు, జాతీయ స్థాయి సదస్సుల నిర్వహణలో కీలక పాత్ర పోషించడంతో ఈ అవార్డు వరించింది.



ఏపీఎస్పీ బెటాలియన్‌లో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న కమాండెంట్ నాగేంద్రరావు



కాకినాడ కౌడా కార్యాలయంలో చైర్మన్ తుమ్మల బాబు, వైస్ చైర్మన్ రాహుల్ మీనా..



వాకలపూడి ఉమా మనో వికాస కేంద్రంలో స్వాతంత్ర్య వేడుకలు..



కాకినాడ రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే నానాజీ ఆధ్వర్యంలో..



కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేసిన మూడో అదనపు జిల్లా జడ్జి ఆనంది

వీరుల త్యాగ నిరతిలో..

- వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవం
- వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ భావన

బోట్‌క్లబ్: భారత ప్రజలలో జాతీయతను నరనరానా చైతన్యపరచే స్వాతంత్ర్య దినోత్సవాన్ని కాకినాడ సిటీ, రూరల్ నియోజకవర్గాల పరిధిలో శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. స్థానిక నగరపాలకసంస్థ కార్యాలయంలో కమిషనర్ భావన జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ నాయకుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ పనితీరు కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. స్థానిక డీసీసీబీ కార్యాలయంలో జాతీయ జెండాను డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ ప్రవీణ్‌కుమార్, నాబార్డు డీజీఎం సోమునాయుడు పాల్గొన్నారు.

ఎందరో త్యాగాల ఫలం

ఎంతో మంది త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందని వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎంతోగానో పనిచేశారన్నారు. పార్టీ ప్రచార కార్యదర్శి రావూరి వేంకటేశ్వరరావు, పార్టీ నాయకులు రాగిరెడ్డి అరుణ్‌కుమార్, సుంకర విద్యాసాగర్ పాల్గొన్నారు.

కాకినాడ నగరంలో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. పార్టీ నాయకులు యార్లగడ్డ రామ్‌కుమార్, పైడా రవీంద్ర పాల్గొన్నారు. స్టీవ్ డోర్ స్టాఫ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పితాని నూకరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానిక ఎన్‌ఎఫ్‌సీఎల్ రోడ్డులోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద సీతారామరాజు కళావేదిక ఆధ్వర్యంలో వేదిక ఉపాధ్యక్షుడు ఎస్‌వీఎస్ మూర్తి, సభ్యులు కర్రి భామిరెడ్డి, పంపన దయానందబాబు జెండా వందనం చేశారు. రోటరీ వృద్ధాశ్రమంలో, సత్యకళావాహినిలో, శ్రీకృష్ణ యువవాహినిలో జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

కాకినాడ రూరల్‌లో..

కాకినాడ రూరల్: స్వాతంత్ర్య వేడుకలు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేట్ విద్యా సంస్థలు, పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థల్లో శుక్రవారం జాతీయ పతాకాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎంపీపీ నందిపాటి అనంతలక్ష్మి, ఎంపీడీ సతీష్, అర్బన్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో చైర్మన్ తుమ్మల రామస్వామి, వీసీ రాహుల్ మీనా, సెక్రటరీ కాశీబాబు తదితరులు పాల్గొన్నారు. రమణయ్యపేట, వాకలపూడి, తూరంగి తదితర గ్రామాలో డిప్యూటీ ఎంపీడీఓ సీతారామాంజనేయులు పాల్గొన్నారు. రమణయ్యపేట కూరగాయలు మార్కెట్ వద్ద వ్యాపార వేత్త రంబాల వెంకట్రావు, వెంకటేశ్వరరావు తదితరులు, అచ్చంపేట జంక్షన్ వద్ద ఆటో యూనియన్ నాయకుడు ఎనుగంటి రాజా ఆధ్వర్యంలో సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వాకలపూడి ఉమా మనో వికాసకేంద్రంలో జరిగిన వేడకల్లో పెద్దిరెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బోట్‌క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ రాఘవేంద్రరావు, నేవీ అధికారి డాక్టర్ ప్రభాకర్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు. అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ ఎంఎస్‌ఎన్ పీజీ సెంటరులో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ ప్రశాంతి శ్రీ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో

రమణయ్యపేటలోని ఏపీఎస్పీ 3వ బెటాలియన్‌లో కమాండెంట్ నాగేంద్రరావు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అడిషనల్ కమాండెంట్ దేవానందరావు, అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, ఏఓ మురళీ తదితరులు పాల్గొన్నారు.

న్యాయస్థానాల ప్రాంగణంలో..

కాకినాడ లీగల్: స్థానిక న్యాయస్థానాల ప్రాంగణంలో మూడో అదనపు జిల్లా జడ్జి జి.ఆనంది జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రాంగణంలో కమిషన్ అధ్యక్షుడు చెరుకూరి రఘుపతి వసంత కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

కాకినాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఏలూరి సుబ్రహ్మణ్యం, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో బార్ జనరల్ సెక్రటరీ చెక్కపల్లి వీరభద్రరావు, బార్ ఉపాధ్యక్షుడు పెన్మెత్స రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆవరణలో కాకినాడ జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1 ఆర్‌వీ రామారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్‌శాఖ ఉద్యోగులు, దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు.

స్పెషల్ సబ్ జైల్‌లో..

కాకినాడ స్పెషల్ సబ్‌జైల్‌లో సూపరింటెండెంట్ ఎం.వీరబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో ఖైదీలు, సబ్‌జైలు ఉద్యోగులు పాల్గొన్నారు.

కరపలో..

కరప: మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, మండల విద్యావనరుల కేంద్ర కార్యాలయంవద్ద జెడ్పీటీసీ సభ్యుడు యాళ్ల సుబ్బారావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్, పోలీసు స్టేషన్‌లో హెచ్‌సీ మునాఫ్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించి, గౌరవవందనం చేశారు. పశువుల ఆసుపత్రిలో కరప సబ్‌డివిజన్ ఏడీ ఎస్‌జే సురేష్‌బాబు, మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎంఏఓ ఇమ్మిడిశెట్టి సత్య, నడకుదురు వ్యవసాయశాఖ కార్యాలయంలో సబ్‌డివిజన్ ఏడీఏ కె.బాబూరావు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు జాతీయ పతాకాలను ఎగురవేశారు. జి.భావారంలో మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు రొక్కాల గణేష్, ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్లు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు జెండా వందనాలు చేశారు. ఎంఈఓ పి.సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీఓ ఎస్‌వీ శ్రీనివాసరావు, ఏఓ బీఎల్ నరసింహం, గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, సీఆర్పీలు వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నడకుదురులో క్రైస్ట్ బిలీవర్ చర్చి యూత్ నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవేడుకలో 100 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంచారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ దేవు దుర్గారావు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులతో కల్సి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఈ ఏడాది పదో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలచిన విద్యార్థులు వి.రమ్యశ్రీసత్యరత్నమణి, ఎస్.తేజదుర్గా భవాని, కె.సంధ్యలకు వరసగా రూ.5 వేలు, రూ.3 వేలు, రూ.2 వేలు వంతున 1984–85 బ్యాచ్ టెన్త్ విద్యార్థులు పోలిశెట్టి తాతీలు, ఆకుల వెంకటశ్రీనివాస్, సలాది సుబ్బారావు, డాక్టర్ శ్రీదేవి, నక్కా ప్రసన్నలక్ష్మి, వత్సవాయ వెంకటపతిరాజు తదితరులు ఇచ్చిన రూ.10 వేలు నగదును హెచ్‌ఎం ఎస్.రాజరాజేశ్వరి, చప్పిడి వెంకటేశ్వరరావు, దేవు వెంకటేశ్వరరావులు అందజేశారు. సిరిపురం ఎంపీపీ పాఠశాలలో ఆ గ్రామం నుంచి వేళంగి హైస్కూలుకు వెళ్లే 10 మంది పేద విద్యార్థులకు ఓంసాయి మెరైన్ కంపెనీ అధినేతలు నున్న రామచంద్రరావు, సూర్యనారాయణ సైకిళ్లను సర్పంచ్ నున్న సుజాత, వీర వెంకట సత్యనారాయణ దంపతులు అందజేశారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న ఆధ్వర్యంలో..

కలెక్టరేట్‌లో...

కాకినాడ క్రైం: కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షణ్మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఏఎల్‌టి విద్యార్థులు రూపొందించిన ఆటో మేటిక్ ఫ్లాగ్ హోస్టింగ్ సిస్టం ఆకట్టుకుంది. కార్యక్రమంలో జేసీ రాహుల్ సహా డీఆర్‌వో వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఎస్పీ కార్యాలయంలో ఎస్‌పి బిందుమాధవ్ ఆధ్వర్యంలో, జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్యకుమారి ఆధ్వర్యంలో, కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో కార్యాలయంలో డీఎంహెచ్‌వో డాక్టర్ నరసింహ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనర్స్ భవనంలో...

బాలాజీచెరువు: స్థానిక పెన్షనర్స్ భవనంలో ఆర్మీ విశ్రాంత మేజర్ జనరల్ జ్యోతుల వెంకటప్రసాద్ జెండా ఆవిష్కరించారు. పెన్షనర్స్ అధ్యక్షుడు పద్మనాభం తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ ఏడాది ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు సభ్యులకు పద్మనాభం ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే పదో తరగతిలో ప్రతిభ చూపిన ఐదుగురికి సంఘ కోశాధికారి వి.శేషగిరి రూ.15 వేలు అందజేశారు.



కరప మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మి



జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జాయింట్ సబ్ రిజిస్ట్రార్-1 రామారావు ఆధ్వర్యంలో..



కరప తహసీల్దార్ కార్యాలయంలో..



కరప హైస్కూల్‌లో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు



జీజీహెచ్‌లో జెండా వందనం చేస్తున్న డాక్టర్ లావణ్యకుమారి

మైనారిటీ సెల్ నేత కరీంకు ద్వారంపూడి అభినందన



మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడిని కలిసిన కరీం బాషా తదితరులు

కాకినాడ రూరల్: వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కరీం బాషా శుక్రవారం కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తనకు ఈ స్థానం కల్పించడంపై ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడేవారికి అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి గుర్తింపు ఇస్తారనేందుకు ఈ నియామకమే నిదర్శనమని ద్వారంపూడి పేర్కొన్నారు. బాషాతో పాటు మైనార్టీ సెల్ రాష్ట్ర జోనల్ అధ్యక్షుడు అబ్దుల్ బషీరుద్దీన్, రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రటరీ హసన్ షరీఫ్, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ అధ్యక్షుడు రెహమాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూకేలో వీసీ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చదువులపై దృష్టిపెట్టాలని వారికి సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ వీవీ సుబ్బారావు, రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు , కో–ఆర్డినేటర్ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే వీఎస్ లక్ష్మీ మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ వి.సంధ్య స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మజ, ఎన్ఎస్ఎస్ పీవోలు కృష్ణ,హారిక పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకలకు ఆలయాల ముస్తాబు



కృష్ణాష్టమి వేడుకలకు ముస్తాబవుతున్న అశోక్‌నగర్‌లోని గోకులం

బోట్‌క్లబ్: నగరంలో శ్రీ కృష్ణుని ఆలయాలు కృష్ణాష్టమి వేడుకలకు ముస్తాబయ్యాయి. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆయా కమిటీలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలతో పాటు ఆలయ పరిసరాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. స్థానిక గోకులంలో శుక్రవారం స్వామి వారికి విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, అష్టాదశ కలశ ఆరాధన, నవగ్రహ ఆరాధన, సహస్ర తులసీదళ అర్చన చేశారు. శనివారం ఉదయం 9 గంటలకు విశేష సహస్రనామార్చన, సాయంత్రం4 గంటలకు ఇస్కాన్ అధ్యక్షుడు అనంత శేషదాసు జన్మాష్టమి వైభవం ప్రవచనం జరుగుతుందని గోకులం అధ్యక్షులు నారాయణం మురళి తెలిపారు. అనంతరం సూర్య నృత్య నికేతన్ ఎం.భరతలక్ష్మి బృందం నృత్య ప్రదర్శన జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం గోపూజ, పల్లకి సేవ, ఉదయం 10 గంటలకు రుక్మిణీ సత్యభామ సమేత కృష్ణస్వామి శాంతి కల్యాణం, శ్రీపుష్పయాగం, పవళింపు సేవ జరుగుతాయన్నారు. స్థానిక దేవాలయంవీధిలోని ఉన్న వేణుగోపాలస్వామి ఆలయంలోను ఏర్పాట్లు పూర్తిచేసినట్టు ఆలయ ఈఓ ఆర్.రాజేశ్వరరావు తెలిపారు. స్థానిక అచ్యుతాపురం రైల్వేగేటు సమీపంలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక గాంధీనగర్‌లోని కృష్ణాలయంతో పాటు నగరంలోని పలు కృష్ణుడు ఆలయాల్లో అష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



ఉత్తమ సేవలకు పురస్కారాలు



డాక్టర్ లావణ్యకుమారి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న వడ్డి గంగాభవాని





డాక్టర్ విష్ణువర్ధన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రంగరాయ నర్సింగ్ ట్యూటర్ ఉమాసుందరి

కాకినాడ రూరల్/కాకినాడ లీగల్/కాకినాడ క్రైం: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన పలువురు అధికారులు స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా శుక్రవారం కాకినాడ పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లాస్థాయి పురస్కారాలు అందుకున్నారు. వారు వరుసగా.. జాయింట్-2 సబ్ రిజిస్ట్రార్ ఎస్‌వీఎస్ఎస్ వీరభద్రరావు, సబ్‌జైలు సూపరింటెండెంట్ వీరబాబు, రూరల్ ఎంపీడీఓ సతీష్, వాకలపూడి పంచాయతీ కార్యదర్శి పాండు రంగారావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ గోవింద కృష్ణ, రమణయ్యపేట మాజీ సర్పంచ్ రత్నప్రసాద్, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.శేషేంద్రశర్మ, మెప్మా డిఈవో, సమాచారశాఖ ఎస్.అజయ్, జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ పెండెం సూర్యప్రకాశరావు, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు, పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి, బ్యాండ్ మేనేజర్ భాస్కరరావు, కాకినాడ ఆర్టీసీ డ్రైవర్ అంతర్జాతీయ వెయిటలిఫ్టర్ మందపల్లి శ్రీనివాస్.

డీ-4 ఎలక్ట్రికల్ ఏఈకి ఉత్తమ పురస్కారం



ఈపీ డీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ్ నుంచి పురస్కారం అందుకుంటున్న ఏఈ రాజు

కాకినాడ రూరల్: కాకినాడ రమణయ్యపేట డి 4 సెక్షన్ ఎలక్ట్రికల్ ఏఈగా పనిచేస్తున్న గౌతు రాజు విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీ తేజ్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం, ప్రశంసా పత్రం అందుకున్నారు.